# గులాబీగూటికి నడింపల్లి మహిళలు

- ఆహ్వానించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు
- కాంగ్రెస్ పార్టీకి 30మంది మహిళలు రాజీనామా

అచ్చంపేట రూరల్/ ఉప్పునుంతల, నవంబర్ 20: మండలంలోని నడింపల్లికి చెందిన 30మంది మహిళలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా విప్ గువ్వల బాలరాజు వారికి గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ మహిళలు ఆదిశక్తి కలిగి ఉన్నవారని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటానని అన్నారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు తవిటి శైలజా, మొరా అలివేల, లక్ష్మిదేవి, సాయిలమ్మ, నారమ్మ, పార్వతమ్మ, తిరుపతమ్మ, లక్ష్మమ్మ, సరిత, కవిత, రజిత తదితరులు ఉన్నారు. బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు రవిందర్‌గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అజయ్ కుమార్, రాములు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

ఉప్పునుంతల మండల పరిధిలోని తాడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జంపుల బాలరాజు ఆదివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలియడంతో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం వారి ఇంటికి వెళ్లి పార్థీవ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. భాధిత కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్: బీఆర్ఎస్‌లో చేరిన మహిళలతో ప్రభుత్వ విప్ బాలరాజు

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

లింగాల, నవంబర్ 20: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని అంబట్‌పల్లి,లింగాల,బాకారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పో లింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కేంద్రాల వద్ద పురుషులకు, మహిళలకు వేరు వేరుగా టాయిలెట్స్ ఏర్పాటు చేసి వాటిపై సూచిక బోర్డులను ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎన్నికల నింబంధనల ప్రకారం ఓటర్ల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెల 22 వరకు ఓటర్లకు వందశాతం స్లిప్పులు అందజేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. కేంద్రాలలో వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు దృష్టి సారించాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో గీతాంజలి,బీఎల్‌వోలు ఉన్నారు.

## ఆది దంపతులకు దశవిధ హారతులు

శ్రీశైలం, నవంబర్ 20: శ్రీశైల మహాక్షేత్రంలో పరమశివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో శాస్త్రోక్త పూజలు ఘనంగా జరిపిస్తున్నట్లు ఈవో, చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి చెప్పారు. కార్తీకమాసంలో తొలి సోమవారం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం పుష్కరిణి వద్ద లక్షదీపార్చన, పుష్కరిణికి దశవిధ హారతులను జరిపించారు. ఈ కార్యక్రమానికి ప్రతియేటా వేల సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొంటారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరన్న, మార్కండేయశర్మ అధికారులు సిబ్బందితోపాటు పీఆర్ఓ శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ సంపాదకుడు అనీల్ కుమార్, ఏఆవోలు మోహన్, హరిదాస్, ఫణిధర్ ప్రసాద్, ఈఈ రామకృష్ణ, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# గువ్వలకు మద్దతుగా దివ్యాంగుల ప్రచారం

లింగాల/ బల్మూరు, నవంబర్ 20: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుకు మద్దతుగా దివ్యాంగులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని అంబట్‌పల్లి, కేసీతండా, అవుసలికుంటలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.4వేలు ఫించన్ పెంచుతూ అండగా నిలిచారని అన్నారు. దివ్యాంగులతో పాటు అన్నివర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని, ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జబ్బార్, జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఉసేన్, కోశాధికారి చందులాల్, కార్యవర్గ సభ్యులు కృష్ణ, రాములు పాల్గొన్నారు.



లింగాల: గువ్వల బాలరాజుకు మద్దతుగా దివ్యాంగుల ఇంటింటి ప్రచారం

**బల్మూరు మండలంలో..**

అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని రామాజీపల్లి, మహదేవపూర్, బాణాల, గోదల్, బల్మూరులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మి, విండోచైర్మన్ నర్సయ్య, సీనియర్ నాయకులు కరుణాకర్‌రావు, చుక్కారెడ్డి, బండపల్లి వెంకటయ్య, నాగయ్య ఎంపీటీసీలు ఆంజనేయులు, నారాయణ, సురేందర్‌రావు, లక్ష్మీదేవమ్మ, సర్పంచులు శివశంకర్, పద్మ, కృష్ణయ్య,రేవతి, ప్రియాంకగణేష్, సువర్ణ, ఉపసర్పంచులు తిరుపతయ్య, రాజు, నిరంజన్, నాయకులు ఉన్నారు.



బల్మూరు : కొండనాగుల గుడిబండ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

# విప్ గువ్వలతోనే అభివృద్ధి సాధ్యం

వంగూరు, నవంబర్ 20: ఇప్పటికే అభివృద్ధి చెందిన వంగూరు మరింత అభివృద్ధి సాధించాలంటే విప్ గువ్వల బాల్‌రాజ్‌ను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఎల్లాగౌడ్ అన్నారు. అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విప్ గువ్వలకు మద్దతుగా సోమవారం వంగూరు మండల కేంద్రంతో పాటు పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేస్తే రైతుబంధు ఎకరాకు రూ.16 వేలు ఇవ్వడంతో పాటు అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు. వంట గ్యాస్ రూ.400 అందించడంతో పాటు రేషన్ కార్డులకు సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం సీఎం కేసీఆర్ అమలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామిగౌడ్, నిరంజన్, సుమన్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



వంగూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

## ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ పథకాలు



ప్రచారంలో చెక్కను కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్

అచ్చంపేట టౌన్, నవంబర్ 20: ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పథకాలు అందాయని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలో కలిసి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ ఖాజాబీ కుతుబద్దీన్, ముక్తాల వెంకటేశ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ప్రజల్లో విశేష స్పందన



దోమలపెంటలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు

అమ్రాబాద్, నవంబర్ 20: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. సోమవారం అమ్రాబాద్ మండలం దోమలపెంటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో గువ్వలకు, కేసీఆర్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, కారు గుర్తుకే మా ఓటు అని ప్రజలు తెలపడం చాలా సంతోషంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్ సీనియర్ నాయకులు శేఖర్, నర్సంగౌడ్, బాబా, విజయలక్ష్మి, పార్వతి, మల్లేశ్వరి, లక్ష్మి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలరాజును భారీ మెజార్టీతో గెలిపిద్దాం



చారకొండలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

చారకొండ, నవంబర్ 20 : విప్ గువ్వల బాలరాజును ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గుండె నిర్మలావిజేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విప్ గువ్వల బాలరాజుకు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలకు పెద్ద ఎత్తున్న నిధులు కేటాయించి గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇంటింటికీ అందిస్తూ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు గజ్జెయాదయ్యగౌడ్, ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

అమ్రాబాద్, నవంబర్ 20: మండలంలోని మన్ననూర్, సార్లపల్లి, మల్లాపూర్ చెంచు పెంటల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకుడు సతీశ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఓటర్ల జాబితాను పరిశీలించి ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్పులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.